క్లుప్తంగా

నూతన కార్యవర్గం ఎన్నిక



నిజామాబాద్‌నాగారం: నగరంలోని నాందేవ్ వాడ విఠలేశ్వర ఆలయంలో గురువారం నగర ఆర్యక్షత్రియ మరాఠ సమాజ్ నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా డిగంబర్‌రావ్ పవార్, ప్రధాన కార్యదర్శిగా నరేందర్ కదం, కోశాధికారిగా జ్యోతిష్య ర్‌సంత్ పాలేని ఎన్నికయ్యారు. మరాఠ సమాజ్ అభ్యున్నతికి కృషి చేస్తానని నూతన అధ్యక్షుడు డిగంబర్‌రావ్ పవార్ పేర్కొన్నారు.

గోశాలకు గడ్డి అందజేత



నిజామాబాద్‌నాగారం: నగరంలోని ఖిల్లా ప్రాంతంలో గల రఘునందన గోశాలకు ఒక ట్రాక్టర్ ఎండు గడ్డిని గురువారం శ్రీ లక్ష్మీ చేయుత సేవా సమితి సభ్యులు అందజేశారు. సమితి ప్రతినిధులు వంగల రమణాచారి, లక్ష్మణ్, వేణుగోపాల్ రావు, శ్యాంకుమార్, రవీందర్, కృష్ణమూర్తి, సందీప్, లింగ నరహరి, ప్రవీణ్‌చారి, గోశాల నిర్వాహకుడు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

మోదీ నాయకత్వాన్ని బలపరచాలి



జక్రాన్‌పల్లి: ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వాన్ని బలపరిచి రానున్న ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారీ ప్రజలను కోరారు. మండలంలోని అర్గుల్, మునిపల్లి గ్రామాల్లో గురువారం లాభర్తీ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ ప్రధాన కూడలిలో కూర్చుని చాయ్‌పే చర్చ జరిపారు. అనంతరం ఉపాధి కూలీలను కలిసి మోదీ చేసిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను తెలిపారు. పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు గద్దె భూమన్న, పద్మారావు దినేష్, జైడి గంగారెడ్డి, జగడం పోశన్న తదితరులు పాల్గొన్నారు.

రైతులకు బోనస్ ఇవ్వాల్సిందే!

నిజామాబాద్‌నాగారం: రైతులకు క్వింటాలు పంటకు రాష్ట్ర ప్రభుత్వం రూ.500 బోనస్ ఇవ్వాల్సిందేనని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. బోనస్ ఇవ్వాల్సి వస్తుందనే ప్రభుత్వం తూతూ మంత్రంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిందని ఒక ప్రకటనలో తెలిపారు. వరికోతలు ప్రారంభమై ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోకి చేరిన కూడా ప్రభుత్వం ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంలో నిర్లక్ష్యం చేస్తుందన్నారు. కొనుగోళ్లు ఎప్పుడు చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మిల్లులు అలాట్‌మెంట్ చేయకపోవడంతో రైతుల వద్ద దళారులు తక్కువ ధరకు పంటను కొంటున్నారన్నారు. గత ఎన్నికల సమయంలో రైతులకు క్వింటాలుకు రూ. 500ల బోనస్ ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందని, వెంటనే హామీని అమలు చేయాల్సిందేన్నారు. ఇప్పుడు కొనుగోళ్లు చేస్తే రైతులకు బోనస్ ఇవ్వాల్సి వస్తుందనే కారణంతో ఇప్పటి వరకు ధాన్యం కొనుగోళ్లు చేపట్టడం లేదన్నారు. రైతులపై ప్రభుత్వానికి ప్రేమ ఉంటే వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

బీజేపీలో చేరిక

కమ్మర్‌పల్లి: బీఆర్ఎస్‌కు ఇటీవల రాజీనామా చేసిన బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింత శ్రీకుమార్ బీజేపీలో గురువారం చేరారు. మండల కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ అర్వింద్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, నాయకులు మోహన్, శ్రీనివాస్, సంజీవ్, ప్రవీణ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలోని కేజీబీవీలో 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రత్యేకాధికారిణి వినోద గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 ఏడాదిలో 6 వతరగతి ప్రవేశాలకు 40 సీట్లు ఖాళీగా ఉన్నాయని అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. విద్యార్థులు ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు జిరాక్స్, బోనాఫైడ్, కుల, ఆదాయ, ఆరోగ్య ధ్రువీకరణ పత్రాలతో పాటు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలను తమ వద్ద ఉంచుకోవాలన్నారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్



ఖిల్లా ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న చిన్నారి



ఇమామ్ బోధనలు వింటున్న ముస్లింలు



ఖిల్లా ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



గుండారంలో శుభాకాంక్షలు తెలుపుకుంటున్న బాలురు

సాక్షి నెట్‌వర్క్, సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో గురువారం రంజాన్ పండుగను ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాకేంద్రంతోపాటు అన్ని మండలాలు, గ్రామాల్లో ముస్లింలు ఉదయాన్నే నూతన వస్త్రాలు ధరించి ఈద్గాల వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. డిచ్‌పల్లి ఈద్గా వద్ద ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీని గురువారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి కలిసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్‌ను జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ నేతలు కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నిజామాబాద్‌రూరల్ మండలం గుండారంలో పండుగ సందర్భంగా ట్రెయినీ ఐపీఎస్ చైతన్యరెడ్డి, రూరల్ ఎస్‌హెచ్‌వో మహేశ్ బందోబస్తు నిర్వహించారు.



గుండారం గ్రామంలో..



ఇందల్వాయి గ్రామంలో..

టోపీలు అదరహో..

రంజాన్ పండుగ పురస్కరించుకొని నగరంలో ఈద్గాల వద్ద ప్రార్థనలు చేసేందుకు వచ్చిన చిన్నారులు, యువకులు వెరైటీ నూతన దుస్తులతో ప్రత్యేకంగా కనిపించారు. రకరకాల టోపీలు, తలపాగాలు ధరించి అందరిని ఆకట్టుకున్నారు.











ఖిల్లా ఈద్గా వద్దకు వస్తున్న ముస్లింలు



ఈద్గా రోడ్డుపై నమాజ్ చేస్తున్న ముస్లింలు



డిచ్‌పల్లి ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



పెద్దవాల్గోట్ గ్రామంలో..











ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ధర్పల్లి జెడ్పీటీసీ జగన్ షబ్బీర్‌అలీకి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి.. తాహెర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నేతలు.. మోపాల్‌లో.. నగరంలోని ఖచ్చియా మసీద్ నుంచి బయటకు వస్తున్న ముస్లింలు

జ్యోతిరావుపూలేకు ఘన నివాళి







నగరంలో పూలే విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న జెడ్పీచైర్మన్ విఠల్‌రావు.. అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్, బీజేపీ నేతలు.. కాంగ్రెస్ భవన్‌లో పార్టీ శ్రేణులు

సాక్షి నెట్‌వర్క్, నిజామాబాద్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో గురువారం మహాత్మ జ్యోతిరావుపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాకేంద్రంతోపాటు అన్ని మండలాలు, గ్రామాల్లో పూలే విగ్రహం, చిత్రపటాలకు వివిధ రాజకీయపార్టీల నాయకులు, ప్రజాసంఘాల నేతలు పూలమాలలు వేసి, నివాళ్లు అర్పించారు. నగరంలోని కాంగ్రెస్ భవన్‌లో పూలే చిత్రపటానికి మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, పార్టీ నేతలు పూలమాల వేసి, నివాళ్లు అర్పించారు. నగరంలోని జ్యోతిరావుపూలే విగ్రహానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్‌కులాచారి నివాళ్లు అర్పించారు. వినాయక్‌నగర్‌లోని పూలే విగ్రహానికి జెడ్పీచైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు పూలమాలలు వేసి, నివాళ్లు అర్పించారు. పూలే పోరాటాలను కొనియాడారు. వివిధ రాజకీయపార్టీల నాయకులు, ప్రజా, విద్యార్థి, యువజన సంఘాల ప్రతినిధులు తదితరులు ఉన్నారు.



ఎన్ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



టీఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో..



బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



సీపీఐ ఆధ్వర్యంలో..



టీఎస్‌యుటీఎఫ్ ఆధ్వర్యంలో..



ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..



జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..



తెయూలో ఏబీవీపీ ఆధ్వర్యంలో..



మోపాల్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో..



పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో..

ఆధ్యాత్మికం

రామాయణ సప్తాహం ప్రారంభం



నిజామాబాద్ సిటీ: నగరంలోని న్యాల్‌కల్‌రోడ్డు కోదండ రామస్వామి ఆలయంలో గురువారం టీటీడీ దేవస్థానం ఆధ్వర్యంలో రామాయణ సప్తాహం ప్రారంభించినట్లు ఆర్గనైజర్ వేదాంతం సీతారామచంద్రమూర్తి తెలిపారు. ఈ నెలా 16వరకు ప్రతిరోజు సాయంత్రం 6.30 గంటలకు వివిధ అంశాలపై రామాయణంపై సమగ్ర ఉపన్యాస సప్తాహం జరుగుతుందన్నారు.

సాయిబాబా ఆలయంలో అన్నదానం



నిజామాబాద్‌రూరల్: మండలంలోని మాధవనగర్ గ్రామంలోగల సాయిబాబా ఆలయంలో గురువారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఆలయ ఈవో శ్రీరామ్‌రవీందర్ మాట్లాడుతూ.. ఆలయంలో ప్రతి గురువారం అన్నదానం ఉంటుందని, అదేవిధంగా సాయిబాబా విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు. ఈనెల 17న శ్రీరామనవమిని వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు వివరించారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు తరలిరావాలని ఆయన తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	74,000	వెండి (కిలో)	85,000
22 క్యారెట్స్	68,265	- నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	30	50
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	30	50	దోసకాయ	15	30
దొండకాయ	20	40	ఆలుగడ్డ	16	30
బీర్నిసుకాయ	30	60	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	30	50
వంకాయ	40	60	బీట్‌రూట్	20	40
పాలకూర	15	30	కరివేపాకు	40	60
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	40	60	గోరుచిక్కుడు	30	50
పుదీనా	40	60	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	50	80			

- సుభాష్‌నగర్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	గీతాంజలి మళ్ళీ వచ్చింది-10.40 టిల్లు స్క్వేర్(తెలుగు)-1.30,10.40 ది ఫ్యామిలీ స్టార్(తెలుగు)-4.20,7.30
స్క్రీన్-2	లవ్‌గురు(తెలుగు)-10.30,10.30 గీతాంజలి మళ్ళీ వచ్చింది (తెలుగు)-1.30,7.35 బడే మియా చోటే మియా(హిందీ)-4.30
స్క్రీన్-3	మైదాన్(హిందీ)-1.20,7.20 మంజుమ్మల్ బాయ్స్(తెలుగు)-4.45 బడే మియా చోటే మియా(హిందీ)-10.45

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	మైదాన్(హిందీ)-9.15 ది ఫ్యామిలీ స్టార్(తెలుగు)-1.05,10.30 టిల్లు స్క్వేర్(తెలుగు)-4.30,7.30
స్క్రీన్-2	బడే మియా చోటే మియా-10.00,7.05 గాడ్జిల్లా ఎక్స్ కాంగ్(3డీ)-1.30 గీతాంజలి మళ్ళీ వచ్చింది -4.05 బడే మియా చోటే మియా (3డీహిందీ)-10.35
స్క్రీన్-3	లవ్‌గురు(తెలుగు)-10.15 ,7.15 మంజుమ్మల్ బాయ్స్-1.25,4.20 గీతాంజలి మళ్ళీ వచ్చింది -10.25
స్క్రీన్ -4	లవ్‌గురు(తెలుగు)-12.40 మైదాన్(హిందీ)-3.45,10.10 శ్రీరంగనీతులు-(తెలుగు)-7.30
దేవి	టిల్లు స్క్వేర్ (తెలుగు)
నటరాజ్	బడే మియా చోటే మియా(హిందీ)- 11.00 6.00
	మైదాన్(హిందీ)-2.00 6.00
లలితామహల్	ది ఫ్యామిలీ స్టార్ (తెలుగు)
విజయ్	గీతాంజలి మళ్ళీ వచ్చింది(తెలుగు)

భీమ్‌గల్‌లో మహిళా శక్తి వందన్ అభియాన్



కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

భీమ్‌గల్: మండల కేంద్రంలో బీజేపీ నాయకులు మహిళా శక్తి వందన్ అభియాన్ కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. కార్యక్రమానికి జిల్లా ఫ్లోర్ లీడర్ స్రవంతిరెడ్డి హాజరై మాట్లాడారు. మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల పై గ్రామస్తులకు వివరించారు. కార్యక్రమంలో నిజామాబాద్ కౌన్సిలర్ సుధీర్, పట్టణ అధ్యక్షుడు యోగేశ్వర నర్సయ్య, సంధ్య రాజు, ఉప్పాల నవీన్, నామాల వెంకటేశ్, పఠాని ప్రవీణ్, లక్ష్మీనారాయణ, మహిళలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

మోర్తాడ్: ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్‌రావు సిబ్బందిని ఆదేశించారు. ధాన్యం నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. మోర్తాడ్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం పరిశీలించి సెక్టా ర్ పరిధిలోని కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ట్రాక్‌షీట్‌లను తీసుకొచ్చి ట్యాబ్‌లోని ఓపీఎంఎస్‌లో ఎంట్రీ చేయాలని సూచించారు. ఆయన వెంట క్లస్టర్ అధికారి ఎం. శ్రీనివాస్, మానిటరింగ్ అధికారి నర్సింగరావు తదితరులు ఉన్నారు.



కార్యదర్శులతో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రావు